suryachitramagazine@gmail.com

# సూర్య చిత్ర

శుక్రవారం 7 ఫిబ్రవరి 2025






# స్టోరీ కాదు బడ్జెట్ మాత్రమే సినిమా








# స్టోరీ కాదు బడ్జెట్ మాత్రమే సినిమా

ఒక కథనం.. సమాజానికి ఒక మెస్సేజ్.. లేదంటే సమాజంలో జరుగుతున్న ఏదైనా వింతను, కొత్త పోకడలను తీసుకుని కథనం కొంత జోడించి నిర్మాణం చేస్తే.. అది ప్రజలకు కనెక్ట్ అవుతుంది. అలా కథ బాగున్న సినిమాలు ఎప్పటికీ ప్రేక్షకులకు కనెక్ట్ అవుతూనే ఉంటాయి. కానీ, ఇప్పుడు సినిమా మారిపోయింది. పోస్టర్ నుంచి డిజిటల్ యుగంలోకి మారినట్లుగా.. సినిమాల్లో కూడా కథ లేకుండానే గంటల తరబడి సినిమాను చూపిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్సీ రావడంతో.. ఇప్పుడు సినీ తారలకు కూడా పెద్దగా పని లేకుండా పోతుంది. రోజుల తరబడి యాక్టింగ్ చేసే పని తగ్గింది. ఎందుకంటే.. ఏదైనా గ్రాఫిక్స్.. ఏం చేద్దామన్న గ్రాఫిక్స్. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్సీ కూడా సినిమాలపై ప్రభావం చూపిస్తుండటంతో.. భారీ బడ్జెట్ అంటూ చెప్తున్న సినిమాలన్నీ 70 శాతం బడ్జెట్‌ను గ్రాఫిక్స్ కోసమే వాడుతున్నారు. ఒకప్పుడు రోబోలతో శంకర్ తెరకెక్కించిన సినిమాను చూసి.. గ్రాఫిక్స్ అదిరిందని అనుకుంటే.. ఇప్పుడు ఏ సినిమా చూసినా గ్రాఫిక్స్ మాయే అయిపోయింది.




ఒక సినిమా మొదలుపెడితే దాని కనీస బడ్జెట్ అనుకుని నిర్మాత సినిమాను మొదలుపెడతారు. కానీ ప్రస్తుతం ఆ రోజులు పోయాయి. సినిమా మొదలు పెట్టేటప్పుడు అనుకున్న బడ్జెట్ కంటే కూడా కొన్ని సినిమాలు ఎక్కువగానే అవుతున్నాయి. స్క్రిప్ట్, టెక్నీషియన్లు లేదా మరేదైనా సంబంధం లేకుండా, సినిమా బడ్జెట్‌లో అత్యంత ప్రాధాన్యమైన అంశం ఏమిటంటే, డిస్ట్రిబ్యూటర్లు సినిమా కోసం చెల్లించే మొత్తం దాదాపు బడ్జెట్‌లో శాతంగా ("బడ్జెట్/సేల్స్") బట్టి ఉంటుంది. ఉదాహరణకు, ఒకే స్క్రిప్ట్ ఇద్దరి స్టార్‌లతో ఒకేలాంటి రెండు సినిమాలు నిర్మిస్తే, ఒకటి 50 మిలియన్‌లకు మరొకటి 10 మిలియన్‌లకు నిర్మించబడితే, %వి%50 మిలియన్‌లకు చేసినది సాధారణంగా %వి%10 మిలియన్‌లకు చేసిన సినిమా కంటే ఐదు రెట్లు ఎక్కువ అమ్ముడవుతుంది.

ఈ విధంగా, సినిమా బడ్జెట్ పెరిగేకొద్దీ, డిస్ట్రిబ్యూటర్లు చిత్రానికి చెల్లించే ధరలు కూడా పెరుగుతాయి. స్వల్ప వ్యత్యాసాలు ఉండవచ్చు, కానీ ఎక్కువ కాదు. పంపిణీదారులందరూ అడిగే మొదటి ప్రశ్న: "బడ్జెట్ ఎంత?" బడ్జెట్ ఎక్కువైతే సినిమా అంత ఎక్కువ అమ్ముడవుతుంది కాబట్టి సినిమాల ఖరీదును పెంచే దిక్కుమాలిన ధోరణి కనిపిస్తోంది. నిర్మాతలు తరచుగా తమ కోసం పెంచిన "నిర్మాత రుసుము" లేదా "ఓవర్ హెడ్ ఛార్జీలు" ట్యాగ్ చేయడం ద్వారా చిత్రం కోసం బడ్జెట్‌ను పెంచుతారు, ఇది సినిమా నిజమైన ధరకు మార్క్-అప్ కంటే మరేమీ కాదు. మిగతావన్నీ విఫలమైనప్పుడు, ధరలను పెంచడానికి నిజమైన బడ్జెట్‌ను అతిశయోక్తి చేయడం ఒక ఇర్రెసిస్టిబుల్ ధోరణి.

## ఎక్కువగా గ్రాఫిక్స్ పైన ఆధారపడడమా?

ఇటీవల చాలా మంది దర్శకులు సినిమా కథలో దమ్మున్నా లేకపోయినా భారీ సెట్లు వేస్తూ సంత్సరాల కొద్దీ సమయాన్ని వెచ్చిస్తూ కథలో దమ్మున్నా లేకపోయినా గ్రాఫిక్స్.. గ్రీన్‌మ్యాట్... వీఎఫ్ఎక్స్ అంటూ ఇలా కొత్త టెక్నాలజీలను వాడతూ సినిమాకి అయ్యే ఖర్చును పెంచేస్తున్నారు. దాంతో సినిమా భారీ బడ్జెట్ సినిమా అయిపోతుంది. అదే విధంగా ఒక సంవత్సరంలో తీయవలసిన సినిమాని 3, 4 సంవత్సరాలు తీస్తూ దాని పై లేనిపోని హైప్‌ని క్రియేట్ చేస్తున్నారు కొంతమంది దర్శకులు. రాజమౌళి సినిమాలు కొన్ని లాజిక్ లేకుండా ఉంటాయి. కానీ అవి బాక్సాఫీస్ వద్ద కలెక్షన్లు కుంభవర్షం కురిపిస్తాయి. దానికి కారణం లేకపోలేదు ప్రేక్షకులని ఓ సరికొత్త బజ్‌లో పడేసి సినిమాలకి కలెక్షన్లను తెచ్చుకోవడం కూడా ఇప్పుడు ఓ సరికొత్త ట్రెండ్ అయిపోయింది. ట్రిపుల్ ఆర్ సినిమాకి కలెక్షన్లు ఎంత వచ్చినప్పటికీ కాస్త మిక్స్‌డ్ టాక్ అనేది అయితే ఒకటి వచ్చింది. అదే విధంగా శంకర్ సినిమాలు కూడా ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తారు. సొసైటీకి ఏదో మెసేజ్ చెప్పాలనే ఉద్దేశంతో దేశంకోసం చేసే సినిమాల్లా ఉంటాయి. అలా ఒకసారి.. రెండు సార్లు వరకు ఓకే కానీ అస్తమానం అదే పాత కథలతో ప్రేక్షకులని ఎంత కాలమని మెప్పించగలరు. పోనీ దీంతో ఏమన్నా బడ్జెట్ తగ్గుతుందా అంటే అదీ లేదు. సంవత్సరాల కొద్దీ ఒకే సినిమాతో ట్రావెల్ అవుతా ఉంటారు. ఈ విధమైన ధోరణి ఎప్పుడైతే తగ్గుతుందో అప్పుడే సినిమాల బడ్జెట్ అనేది కూడా తగ్గించవచ్చు.

ఒకప్పుడు దర్శకులు హై బడ్జెట్ లేకపోయినా అద్భుతమైన సినిమాలను తెరకెక్కించిన రోజులు ఉన్నాయి. అవి కూడా మంచి కలెక్షన్లే వచ్చాయి. ఇప్పుడు ట్రెండ్ మారి సోషల్ మీడియా పెరిగి టెక్నాలజీ పెరిగే సరికి అన్ని విషయాలు బయటకు వచ్చి బహిర్గతం అవుతున్నాయి. అంతే కాదు. కలెక్షన్లు కూడా దాదాపుగా ఫేక్ అయి ఉంటున్నాయి. గొప్పలకు పోయి కూడా కొంత మంది నిర్మాతలు ఫేక్ కలెక్షన్లు ఇటు సోషల్ మీడియాలో హీరోల ఫ్యాన్స్ కూడా మా హీరో సినిమా ఇంత కలెక్ట్ చేసిందంటే మా హీరో సినిమా ఇంత కలెక్ట్ చేసిందని వాదనలు పడుతున్నారు.

## రెమ్యూనరేషన్ల ప్లాబ్లమా?

ఒకప్పుడు ఒక హీరో ఒక సినిమాని ఒక 3 నుంచి 6 నెలలు లేదంటే ఒక సంవత్సరంలోపు పూర్తి చేసుకునేవారు. మరికొంత మంది హీరోలయితే

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 7 ఫిబ్రవరి 2025



సంవత్సరంలో 3,4 సినిమాలు కూడా చేసిన దాఖలాలు ఉన్నాయి. మరి ఇప్పుడు పరిస్థితులు అలా లేవు. ఒక్కో సినిమాకి 3,4 సంవత్సరాలు వేచి చూడాల్సి వస్తుంది. తిరిగి ఆ చిత్రానికి తగ్గ మేకోవర్‌లో అదే విధంగా వారి మెయింటెనెన్స్ కూడా ఉంటుంది. దీంతో హీరోలు రెమ్యూనరేషన్లు కూడా అమాంతం పెంచేస్తున్నారు.

టాలీవుడ్‌లో టాప్ రెమ్యున రేషన్ లెవల్‌లో ఉన్న హీరోల్లో ప్రభాస్, మహేశ్‌బాబు, పవన్ కల్యాణ్ ఉన్నారు తరువాత స్థానాల్లో చిరంజీవి, ఎన్టీఆర్, రామ్‌చరణ్, అల్లు అర్జున్ ఉన్నారు. ఇక పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కొత్త మూవీ 'స్పిరిట్' కి 120–150 కోట్లు పారితోషికం తీసుకోబోతున్నాడని ఇప్పుడు ఫిలింనగర్ లో చర్చ జరుగుతుంది. 8 భాషల్లో నిర్మించనున్న ఈ సినిమా బడ్జెట్ 300 కోట్లని, అందులో సగం హీరో రెమ్యూనరేషనే ఉందనే ఇప్పుడు హాట్ టాపిక్.

బాహుబలి తర్వాత టాలీవుడ్ స్థాయి అమాంతం పెరిగింది. మన సినిమాలు దేశ వ్యాప్తంగా విడుదల అవుతున్నాయి. ఆల్ ఇండియా బాక్సాఫీస్‌ని కొల్లగొడు తున్నాయి. ఒకప్పుడు బాలీవుడ్ సినిమాలు తెలుగులో రీమేక్ అయ్యేవి.. కానీ ఇప్పుడు మన సినిమాలే అక్కడ రీమేకై.. భారీ వసూళ్లని రాబడుతున్నాయి. మన దర్శ కులు పాన్ ఇండియా స్థాయిలో సినిమాలను తెరకెక్కి స్తున్నారు. దీంతో టాలీవుడ్ సినిమాల స్థాయి అమాంతం పెరిగిపోయింది. స్థాయి పెరగడంతో హీరోల రెమ్యునరే షన్ కూడా భారీగా పెరిగింది. కానీ, ఒక్కో సినిమాకు హీరోలు ఎంత తీసుకుంటారనేది అఫిషియల్‌గా ఎక్కడ ప్రకటించలేదు. కానీ వారి సినిమా స్థాయి, బడ్జెట్, వసూలు చేసిన కలెక్షన్లను బట్టి హీరోల డిమాండ్ ఉంటుందని సినీ విశ్లేషకుల అంచనా ప్రకారం.. తెలుగు టాప్ హీరోల పారితోషకాలు ఇలా ఉన్నాయి.. ప్రభాస్ 80–100 కోట్లు, పవన్ కళ్యాణ్ 50–60 కోట్లు, మహేష్‌బాబు 50–60 కోట్లు, చిరం వి 40–50 కోట్లు, జూనియర్ ఎన్టీఆర్ 30–40 కోట్లు, రామ్‌చరణ్ 30–40 కోట్లు, అల్లు అర్జున్ 25–35 కోట్లు, బాలకృష్ణ 10–12 కోట్లు, నాని 10–12 కోట్లు, విజయ్ దేవరకొండ 10–12 కోట్లు, అలాగే రవితేజ 10–15 కోట్లు, రామ్ 10–12 కోట్లు, వెంకటేష్, నాగార్జున 5–8 కోట్లు డిమాండ్ చేస్తున్నారని టాక్. ఎంత గొప్ప సినిమా అయి నా ఓపెనింగ్ కలెక్షన్ల విషయంలో స్ట్రాంగ్ ఇమేజి



చేసే స్తుంటారు. ప్రస్తుతం అలాంటి దర్శకులు కూడా ఇప్పుడు ఎక్కువగానే ఉన్నారు. కంటెంట్ కొత్తగా ఉంటే చాలు తెలుగు ప్రేక్షకులు అందు లోని నటీన టులు ఎవ్వ రు బడ్జెట్ ఎంత అని ఆలో చిం చరు. కేవలం ఆ సినిమాని ఆదరించి హిట్ చేసేస్తారు. అది తెలుగు ప్రేక్షకుడి సినిమా టేస్ట్.





ఉపయోగపడు తుంద నడంలో సందేహంలేదు. మరో వైపు అతి తక్కువ బడ్జెట్‌లో తీయబడి ఏడెనిమిది రెట్లు ఎక్కువ కలెక్షన్లు సాధి స్తున్న సినిమాల సంఖ్య కూడా పెరుగు తోంది.

కథలో సత్తాలేకపోయినా భారీ సెట్లు వేయడమా?

దర్శకులు కొన్ని సన్నివేశాల కోసం భారీ.. భారీ సెట్లు వేస్తుంటారు. ఆ సెట్‌కే చాలా ఖర్చుచేస్తుంటారు. కొన్నిసార్లు దాని వల్ల కూడా నిర్మాణ విలువలు అమాంతం పెరిగిపోతుంటాయి. కథలో ఎలాంటి సత్తా లేకపోయినా లొకేషన్లు.. సెట్లకే భారీగా ఖర్చు పెట్టేసి అక్కడే ఒక హైప్‌ని క్రియేట్





బిగ్ బాస్ రియాలిటీ షో తెలుగులో 8 సీజన్లను పూర్తి చేసుకుంది. లాస్ట్ డిసెంబర్ లో బిగ్ బాస్ సీజన్ 8 పూర్తి కాగా ఈ సీజన్ లో స్టార్ మా సీరియల్ యాక్టర్ నిఖిల్ మలియక్కల్ టైటిల్ విన్నర్ గా నిలిచాడు. బిగ్ బాస్ సీజన్ 8 అయిపోయింది.. సీజన్ 9 కి చాలా టైం ఉంది. బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 కూడా ఈసారి సెప్టెంబర్ లోనే ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఐతే బిగ్ బాస్ సీజన్ 9 కి ముందే బిగ్ బాస్ ఆడియన్స్ కోసం నాన్ స్టాప్ ని తెచ్చే ప్లానింగ్ లో ఉన్నారు. బిగ్ బాస్ 24/7 అదే బిగ్ బాస్ నాన్ స్టాప్ ఆల్రెడీ మొదటి సీజన్ జరిగింది. కింగ్ నాగార్జున హోస్ట్ గానే ఆ సీజన్ జరగ్గా బింధు మాధవి నాన్ స్టాప్ సీజన్ విన్నర్ గా నిలిచింది. ఐతే లాస్ట్ ఇయరే బిగ్ బాస్ నాన్ స్టాప్ రెండో సీజన్ వస్తుందని వార్తలు వచ్చాయి. కానీ అది జరగలేదు. బిగ్ బాస్ నాన్ స్టాప్ అదే 24/7 రెండో సీజన్ ఈసారి తప్పకుండా ఉంటుందని చెబుతున్నారు. సీజన్ 8 ముగింపు టైం లోనే బిగ్ బాస్ టీం ఈసారి బిగ్ బాస్ నాన్ స్టాప్ త్వరగానే మొదలు పెట్టాలని అనుకున్నారట. ఐతే టీం అంతా కూడా ఫిక్స్ అయినా ఇంకా ఎందుకో లేట్ చేస్తున్నారని తెలుస్తుంది. అసలైతే బిగ్ బాస్ నాన్ స్టాప్ రెండో సీజన్ ఈ ఫిబ్రవరి రెండో వారం నుంచి మొదలు పెట్టాల్సి ఉంది. ఐతే ఇప్పటివరకు బిగ్ బాస్ హౌస్ సెటప్ ని ఇంకా మార్చలేదని తెలుస్తుంది. బిగ్ బాస్ సీజన్ 8 సెట్ లోనే బిగ్ బాస్ నాన్ స్టాప్ కి సంబంధించిన సెటప్ అంతా చేయాల్సి ఉంది. కానీ అది ఇంకా పూర్తి కాలేదట. ముందు సీజన్లతో పోలిస్తే బిగ్ బాస్ సీజన్ 8 ఓటీటీలో వీక్షణలు ఎక్కువ జరిగాయి. ముఖ్యంగా డిస్నీ సబ్ స్క్రైబర్స్ కి ఎలాంటి యాడ్స్ లేకుండా బిగ్ బాస్ రావడం వల్ల ఓటీటీలోనే ఎపిసోడ్ చూసేస్తున్నారు. అందుకే ఈసారి బిగ్ బాస్ నాన్ స్టాప్ తప్పకుండా ఆడియన్స్ ఎంగేజ్ చేసేలా ఉంటుందని అంటున్నారు. బిగ్ బాస్ నాన్ స్టాప్ రెండో సీజన్ ఎప్పుడు వస్తుందా అని బిగ్ బాస్ లవర్స్ ఎగ్జైటింగ్ గా ఉన్నారు.





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తాను నిర్మిస్తున్న భారీ చిత్రం 'హరి హర వీరమల్లు' ఘన విజయం సాధిస్తుందని ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం నమ్మకం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 4న తన పుట్టినరోజు సందర్భంగా ప్రకటన విడుదల చేసిన ఎ.ఎం. రత్నం, 'హరి హర వీరమల్లు'తో పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రేక్షకుల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోయే చిత్రాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఎ.ఎం.రత్నం సమాజంలో సానుకూలతను వ్యాప్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. తన చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరితో పాటు మన దేశం, సమాజం మెరుగ్గా ఉండాలని కోరుకుంటారు. గొప్ప అయ్యప్ప భక్తుడైన ఎ.ఎం.రత్నం, 42 సంవత్సరాలుగా స్వామి మాలను ధరిస్తూ శబరిమల యాత్రను కొనసాగిస్తున్నారు. తన వినయం, దాతృత్వం, నిబద్ధత, అంకితభావానికి పేరుగాంచిన ఈ అగ్ర నిర్మాత, భారతీయ సినిమా యొక్క సాంకేతిక విలువలు, ప్రమాణాలను మెరుగుపరచాలని మరియు చిత్ర పరిశ్రమను మెరుగుపరచాలని ఎల్లప్పుడూ కోరుకుంటారు. ఎ.ఎం.రత్నం ప్రస్తుతం జాతీయ సమగ్రత గురించి మాట్లాడే భారీ బడ్జెట్ పీరియడ్ డ్రామా, హరి హర వీర మల్లును నిర్మిస్తున్నారు. పవన్ నటిస్తున్న మొదటి పాన్ ఇండియా సినిమా ఇదే కావడం విశేషం. ఎ.ఎం.రత్నం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా నటిస్తోన్న ఈ ఎపిక్ యాక్షన్ డ్రామా, పాన్ ఇండియా స్థాయిలో విడుదలై ఘన విజయం సాధిస్తుందని ఎ.ఎం.రత్నం నమ్మకం వ్యక్తం చేశారు.



తెలుగు సినిమా కీర్తి కెరటాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన కళాత్మక దృశ్య కావ్యం,"శంకరాభరణం"

చిత్రం విడుదలయ్యి నేటికి 45 సంవత్సరాలు పూర్తయ్యింది. ఫిబ్రవరి 2 , 1980 వ సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో విడుదలయ్యింది . కళా తపస్వి శ్రీ కే.విశ్వనాధ్ దర్శకత్వంలో , పూర్ణోదయా ఆర్ట్ క్రియేషన్స్ పతాకం పై శ్రీ ఏడిద నాగేశ్వరరావు – ఆకాశం శ్రీరాములు నిర్మించారు . ఈ చిత్రం ఇక్కడ సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా, పక్క రాష్ట్రాలైన తమిళనాడు , కర్ణాటక %�děl% కేరళ ల్లో కూడా అఖండ విజయం సాధించి, అప్పట్లోనే పాన్ ఇండియా మూవీ గా నిలచ్చి , అమెరికా



లో కూడా రెగ్యులర్ థియేటర్స్ లో విడుదలైన మొట్ట మొదటి చిత్రం ఇదే. అలాగే ప్రపంచ నలు మూలల్లో ఎన్నో దేశాల్లో విడుదలయ్యి, తెలుగు సినిమా సత్తా ఏంటో చూపించింది ఈ చిత్రం. ఆ రోజుల్లో ఎవరి నోట విన్నా శంకరాభరణం గురించే ప్రస్తావన . శాస్త్రీయ సంగీతానికి ఆదరణ కరువైన రోజుల్లో , ఈ చిత్రం విడుదల తరువాత ఎంతో మంది శాస్త్రీయ సంగీతం నేర్చుకోవటం మొదలుపెట్టారు . ప్రతి తెలుగు వాడు మా సినిమా అని గర్వంగా చెప్పుకొనేవారు.

ఇక అవార్డుల విషయానికి వస్తే , జాతీయ అవార్డుల్లో కళాత్మక విలువలు , వినోదాత్మకం తో కూడిన జనరంజక చిత్రంగా స్వర్ణ కమలం అందుకుంది. తెలుగులో స్వర్ణ కమలం అందుకున్న తొలి తెలుగు చిత్రం కూడా ఇదే. అలాగే గాయకులు శ్రీ ఎస్.పీ.బాలసుబ్రహ్మణ్యం కు ఉత్తమ నేపధ్య గాయకునిగా తొలి సారి జాతీయ అవార్డు , శ్రీమతి వాణి జయరాం కు ఉత్తమ గాయకురాలు గా , శ్రీ కే.వి.మహదేవన్ ఉత్తమ సంగీత దర్శకునిగా జాతీయ అవార్డులు అందుకున్నారు . %దీవయిఖఅశీఅ% ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ( ఫ్రాన్స్ ) లో ఉత్తమ చిత్రంగా అంతర్జాతీయ అవార్డు అందుకున్నది. అలాగే మన ఆంధ్ర ప్రదేశ్ నంది అవార్డులు 8 గెలుచుకుంది . ఇక దేశంలోని అనేక సాంస్కృతిక సంస్థలు ఈ చిత్ర బృందాన్ని అవార్డులు, సన్మానాలతో ముంచెత్తాయి . శ్రీ చాగంటి కోటేశ్వర రావు గారు శంకరాభరణం చిత్రంపై మూడు రోజులు ప్రవచనాలు కార్యక్రమం చేసారు , అలా ఓ చిత్రంపై ప్రవచనం నిర్వహించటం అదే మెదటి సారి. ఈ చిత్రానికి పని చేసిన ప్రతి ఒక్కరికీ ఓ ప్రత్యేక గౌరవాన్ని తీసుకు వచ్చిందీ చిత్రం. జె.వి. సోమయాజులు గార్ని అందరూ శంకరాభరణం శంకరశాస్త్రి అనే పిలిచేవారు . అలాగే వాంప్ పాత్రలు ఎక్కువగా చేసే మంజు భార్గవి చాలా పవిత్రమైమ తులసి పాత్రలో లీనమైపోయింది . ప్రముఖ హాస్య నటులు శ్రీ అల్లు రామలింగయ్య ఓ కీలక పాత్ర పోషించారు . ఈ చిత్ర పాటలు ఇప్పటికీ భాష తో సంబంధం లేకుండా అందరూ పాడుతూనే ఉంటారు . ఈ చిత్ర నిర్మాత ఏడిద నాగేశ్వరరావు తాను చెన్నై %�děl% హైదరాబాద్ లో నిర్మించిన ఇళ్లకు శంకరాభరణం అనే పేరు పెట్టుకున్నారు . నాలుగున్నర దశాబ్దాలు గడిచినా , ఇంకా ఈ చిత్రం ఏదో మాధ్యమంలో ప్రేక్షకులను అలరిస్తూనే ఉంటుంది .

సూర్య చిత్ర
శుక్రవారం 7 ఫిబ్రవరి 2025



# ఓటీటీలో 36 సినిమాలు.. తెలుగులో 18.. స్పెషల్‌గా 11 మాత్రమే..




**ఈ మధ్యకాలంలో థియేటర్లలో రిలీజ్ అయ్యే సినిమాలతో సమానంగా ఓటీటీలో రిలీజ్ అయ్యే సినిమాల మీద కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి కనిపిస్తుంది. ఈ క్రమంలో ప్రతి వారం ఓటీటీలో ఏ కంటెంట్ రిలీజ్ అవుతుంది అనే విషయం మీద ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పటికే సంక్రాంతి కానుకగా పలు సినిమాలు రిలీజ్ అయ్యాయి. ఇప్పటికే మెగా హీరో రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ సినిమా రిలీజ్ అయ్యింది. అలాగే ఈ సినిమా మిక్స్ టాక్ ని సొంతం చేసుకుంది. ఇక అలా రిలీజ్ అవుతాయో లేదో.. ఇలా ఓటీటీ ప్లాట్ ఫామ్ లో స్ట్రీమింగ్ అవుతుంటాయి. ఇక ఈ వారం ఓటీటీ లవర్స్ కు పండగే పండగ అనే చెప్పాల్సిందే. ఈ వారం ఎన్ని సినిమాలు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్నాయో తెలుసా.. ఓటీటీ ప్లాట్ ఫామ్ అయిన అమెజాన్ ప్రైమ్ లో గేమ్ ఛేంజర్ సినిమా ఫిబ్రవరి 7న విడుదల కానుంది. ఈ సినిమాకు డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించారు. అలాగే నెట్ ఫ్లిక్స్ లో ది గ్రేటెస్ట్ రైవల్రీ:**




**ఇండియా వర్సెస్ పాకిస్థాన్ డాక్యుమెంటరీ సిరీస్ కూడా ఈ నెల 7 న స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమా కథ భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య జరిగే క్రికెట్ సమరంపై నడుస్తుంది. జీ5 ఓటీటీలో మిసెస్ సినిమా స్ట్రీమింగ్ కానుంది. ఈ సినిమాకు ఆర్తి కడవ్ దర్శకత్వం వహించారు. ఇక ఆహా ఓటీటీ ప్లాట్ ఫామ్ లో వివేకానందన్ వైరల్ మూవీ స్ట్రీమింగ్ కానుంది. అలాగే హాట్ స్టార్ ఓటీటీలో కోబలి మూవీ స్ట్రీమింగ్ అవుతుంది. ఈ మూవీకి రేవంత్ లెవక దర్శకుడు. ది మెహతా బాయ్స్ సినిమా కూడా ఫిబ్రవరి 7వ తేదీన ఓటీటీలో రిలీజ్ అవుతుంది. బొమన్ ఇరానీ, అవినాశ్ తివారీ ఈ మూవీకి ముఖ్య పాత్రలలో కనిపించనున్నారు. ఇక వరుణ్ ధావన్, కీర్తి సురేశ్ కలిసి నటించిన బేబీ జాన్ సినిమా కూడా ఓటీటీలో స్ట్రీమింగ్ అవ్వనుంది. తేరికి అనే తమిళ మూవీని హిందీ రీమేక్?గా చేసి డైరెక్టర్ కలీస్ ఈ సినిమాను తెరకెక్కించారు.**

### మొత్తం 36 సినిమాలు

ఓటీటీలోకి ఈ వారం 36 సినిమాలు డిజిటల్ స్ట్రీమింగ్ కానున్నాయి. వాటిలో తెలుగులో 18 అందుబాటులో ఉన్నాయి. అయితే, అన్నింటిలో మొత్తంగా చూసేందుకు స్పెషల్‌గా 11 సినిమాలు మాత్రమే ఉన్నాయి. అవన్నీ క్రైమ్ థ్రిల్లర్, రొమాంటిక్, ఫ్యామిలీ డ్రామా జోనర్స్‌లో ఓటీటీ రిలీజ్ కానున్నాయి.

ఓటీటీలోకి ఈ వారం 36 వరకు సినిమాలు డిజిటల్ స్ట్రీమింగ్ కానున్నాయి. అవన్నీ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్, సైన్స్ ఫిక్షన్, రొమాంటిక్, కామెడీ, రివేంజ్ క్రైమ్ థ్రిల్లర్, డాక్యుమెంటరీ, ఫ్యామిలీ డ్రామా వంటి జోనర్స్ గల సినిమాలు నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, సోనీ లివ్, జీ5, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్, ఈటీవీ విన్, ఆహాలో ఓటీటీ రిలీజ్ కానున్నాయి.

### నెట్?ఫ్లిక్స్?

బొగోటా: సిటీ ఆఫ్ ది లైఫ్స్ (కొరియన్ క్రైమ్ థ్రిల్లర్ సినిమా)- ఫిబ్రవరి 3
కైండ ప్రెగ్నెంట్ (ఇంగ్లీష్ రొమాంటిక్ కామెడీ వెబ్ సిరీస్)- ఫిబ్రవరి 4
అనుజ (అమెరికన్ హిందీ షార్ట్ ఫిల్మ్) - ఫిబ్రవరి 5
ప్రిజన్ సెల్ 211 (హాలీవుడ్ సర్వైవల్ డ్రామా వెబ్ సిరీస్)- ఫిబ్రవరి 5
సెలబ్రిటీ బేర్ హంట్ (ఇంగ్లీష్ రియాలిటీ కాంపిటీషన్ షో)- ఫిబ్రవరి 5
ఆపిల్ సైడర్ వెనిగర్ (ఇంగ్లీష్ థ్రిల్లర్ డ్రామా చిత్రం)- ఫిబ్రవరి 6
ది ఆర్ మర్డర్స్ (ఇంగ్లీష్ క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్)- ఫిబ్రవరి 6
కసాండ్రా (జర్మనీ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- ఫిబ్రవరి 6
ది గ్రేటెస్ట్ రైవల్రీ: ఇండియా వర్సెస్ పాకిస్తాన్ (హిందీ డాక్యుమెంటరీ సిరీస్)- ఫిబ్రవరి 7

అమెజాన్ ప్రైమ్ ఓటీటీ
ఇన్విసిబుల్ సీజన్ 3 (ఇంగ్లీష్ యానిమేటెడ్ వెబ్ సిరీస్)- ఫిబ్రవరి 6
ది మెహతా బాయ్స్ (హిందీ ఫ్యామిలీ డ్రామా చిత్రం)- ఫిబ్రవరి 7
న్యూటోపియా (సౌత్ కొరియన్ హారర్, సర్వైవల్ ఫాంటసీ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- ఫిబ్రవరి 7

సోనీ లివ్ ఓటీటీ
రేఖా చిత్రం (మలయాళ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ సినిమా)- ఫిబ్రవరి 5
బడా నామ్ కరేంగే (హిందీ రొమాంటిక్ డ్రామా వెబ్ సిరీస్)- ఫిబ్రవరి 7

మనోరమ మ్యాక్స్ ఓటీటీ
స్వర్గం (మలయాళ ఫ్యామిలీ డ్రామా చిత్రం)- ఫిబ్రవరి 7
వాలియెట్టన్ 4కె (మలయాళ యాక్షన్ థ్రిల్లర్ సినిమా)- ఫిబ్రవరి 7
లవ్ యు టు డెత్ (స్పానిష్ రొమాంటిక్ చిత్రం)- ఆపిల్ ప్లస్ టీవీ ఓటీటీ- ఫిబ్రవరి 5
వివేకానందన్ వైరల్ (తెలుగు డబ్బింగ్ మలయాళ కామెడీ డ్రామా సినిమా) ఆహా ఓటీటీ- ఫిబ్రవరి 7
మిసెస్ (హిందీ ఫ్యామిలీ డ్రామా సినిమా) -జీ5 ఓటీటీ- ఫిబ్రవరి 7

ఈటీవీ విన్ ఓటీటీ సినిమాలు
వీటితోపాటు ఒక్క ఈటీవీ విన్ ఓటీటీలోనే ఫిబ్రవరి 6న 16 సినిమాలు స్ట్రీమింగ్ కానున్నాయి. అవి ఇది వరకు పలు రిలీజ్ అయిన అలా మొదలైంది, అతడు, బేవర్స్, బిచ్చగాడ మజాకా, బ్లఫ్ మాస్టర్, బాడీ గార్డ్, క్రేజీ ఫెలో, ఫిదా, ఖాకీ, మోసగాళ్లకు మోసగాడు, ఊరు పేరు భైరవకోన, పాండురంగడు, సింహా, తరువాత ఎవరు, టాప్ గేర్, వాన సినిమాలు. వీటిని 4కే, డీబీ ప్లస్ ఆడియో క్వాలిటీతో తెలుగులో ఓటీటీ రిలీజ్ చేయనున్నారు.

### టాప్-7 రిలీజ్?లు.. డిఫరెంట్ జానర్లలో.. క్రికెట్ సిరీస్ కూడా

ఈ వారం వివిధ ఓటీటీ ప్లాట్?ఫామ్?ల్లో నయా సినిమాలు, వెబ్ సిరీస్?లు అడుగుపెట్టనున్నాయి. విభిన్న జానర్లలో కంటెంట్ స్ట్రీమింగ్?కు రానుంది. ఇందులో ఏడు రిలీజ్?లపై ఎక్కువ ఆసక్తి ఉంది. వివిధ జానర్లలో ఇవి ఉన్నాయి. రామ్?చరణ్ హీరోగా నటించిన గేమ్ ఛేంజర్ ఇదే వారం అడుగుపెట్టనుంది. భారత్, పాకిస్థాన్ క్రికెట్ సమరంపై రూపొందిన ఓ సిరీస్ ఎంట్రీ ఇవ్వనుంది. ఈ వారం ఓటీటీల్లోకి రానున్న 7 ముఖ్యమైన రిలీజ్?లు ఏవో ఇక్కడ చూడండి.

### గేమ్ ఛేంజర్

గ్లోబల్ స్టార్ రామ్?చరణ్ హీరోగా నటించిన గేమ్ ఛేంజర్ చిత్రం ఈ శుక్రవారం (ఫిబ్రవరి 7) అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో స్ట్రీమింగ్?కు రానుంది. సంక్రాంతి సందర్భంగా జనవరి 10న థియేటర్లలో రిలీజైన ఈ పొలిటికల్ యాక్షన్ మూవీ నెలలోగానే ఓటీటీలో స్ట్రీమింగ్?కు వచ్చేస్తోంది. తెలుగు, తమిళం, కన్నడలో ప్రైమ్ వీడియోలో మరో రెండు రోజుల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్?కు అడుగుపెట్టనుంది. గేమ్ ఛేంజర్ మూవీకి శంకర్ దర్శకత్వం వహించగా.. బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది.

### ది గ్రేటెస్ట్ రైవల్రీ: ఇండియా వర్సెస్ పాకిస్థాన్

'ది గ్రేటెస్ట్ రైవల్రీ: ఇండియా పాకిస్థాన్' డాక్యుమెంటరీ సిరీస్ ఫిబ్రవరి 7న నెట్?ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్?కు రానుంది. భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య క్రికెట్ సమరంపై ఈ సిరీస్ రూపొందింది. ఇరు జట్ల మధ్య గతంలో జరిగిన కీలక మ్యాచ్?లు, ముఖ్యమైన ఘట్టాలు, దిగ్గజ ఆటగాళ్ల అభిప్రాయాలు, ఉత్కంఠభరిత క్షణాలు ఈ సిరీస్?లో ఉంటాయి. క్రికెట్ అభిమానులకు ఈ సిరీస్ ఓ ఫీస్ట్‌లా ఉండనుంది. నెట్?ఫ్లిక్స్ ఓటీటీలో 7వ తేదీ నుంచి ది గేటెస్ట్ రైవల్రీ చూడొచ్చు.

### మిసెస్జ

మిసెస్ చిత్రం ఫిబ్రవరి 7న జీ5 ఓటీటీ ప్లాట్?ఫామ్?లో స్ట్రీమింగ్?కు రానుంది. థియేటర్లలో కాకుండా నేరుగా ఈ ఫ్యామిలీ డ్రామా మూవీ స్ట్రీమింగ్?కు అడుగుపెడుతోంది. మలయాళ పాపులర్ మూవీ 'ది గ్రేట్ ఇండియన్ కిచెన్'కు హిందీ రీమేక్?గా ఈ మూవీ రూపొందింది. మిసెస్ చిత్రంలో సాన్య మల్హోత్రా, నిషాంత్ దహియా ప్రధాన పాత్రలు పోషించగా.. ఆర్తి కడవ్ దర్శకత్వం వహించారు.

### వివేకానందన్ వైరల్

వివేకానందన్ వైరల్ మూవీ ఫిబ్రవరి 7వ తేదీ ఆహా ఓటీటీ ప్లాట్?ఫామ్?లో స్ట్రీమింగ్?కు అడుగుపెట్టనుంది. గతేడాది థియేటర్లలో రిలీజైన మలయాళ కామెడీ డ్రామా మూవీ వివేకానందన్ వైరలను చిత్రానికి తెలుగు డబ్బింగ్? వెర్షన్???గా వస్తోంది. వివేకానందన్ వైరల్ చిత్రంలో షైన్ టామ్ చాకో, స్వస్తిక గ్రేస్ ఆంటోనీ లీడ్ రోల్స్ చేశారు. ఈ మూవీని తెలుగులో ఫిబ్రవరి 7 నుంచి ఆహాలో వీక్షించుచొచ్చు.

### కోబలి

తెలుగు రివేంజ్ యాక్షన్ వెబ్ సిరీస్ 'కోబలి' ఇప్పటికే ఈ మంగళవారం (ఫిబ్రవరి 7) డిస్నీ హాట్?స్టార్ ఓటీటీలో స్ట్రీమింగ్?కు ఎంట్రీ ఇచ్చింది. రాయలసీమ బ్యాక్?డ్రాప్?లో రూపొందిన ఈ సిరీస్?లో రవిప్రకాశ్ ప్రధాన పాత్ర పోషించగా.. రేవంత్ లెవక దర్శకత్వం వహించారు.

### ది మెహతా బాయ్స్

ఎమోషనల్ డ్రామా మూవీ 'ది మెహతా బాయ్స్' ఫిబ్రవరి 7వ తేదీన అమెజాన్ ప్రైమ్ వీడియోలో నేరుగా స్ట్రీమింగ్?కు రానుంది. ఈ చిత్రంలో బొమన్ ఇరానీ, అవినాశ్ తివారీ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ మూవీకి బొమన్ ఇరానీనే దర్శకత్వం వహించారు. తండ్రీకొడుకుల మధ్య ఈ సినిమా సాగుతుంది.

### బేబీ జాన్

వరుణ్ ధావన్, కీర్తి సురేశ్ హీరోహీరోయిన్లుగా నటించిన బేబీ జాన్ చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో నేడు స్ట్రీమింగ్?కు వచ్చింది. అయితే, రెంటల్ విధానంలో స్ట్రీమింగ్?కు అడుగుపెట్టింది. గత డిసెంబర్ 25వ తేదీన ఈ యాక్షన్ డ్రామా మూవీ థియేటర్లలో విడుదలైంది. కీర్తి సురేశ్ ఈ చిత్రంతోనే బాలీవుడ్?లోకి ఎంట్రీ ఇచ్చారు. తమిళ మూవీ తేరికి హిందీ రీమేక్?గా బేబీ జాన్?ను డైరెక్టర్ కలీస్ తెరకెక్కించారు.

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

www.suryaa.com

శుక్రవారం 7 ఫిబ్రవరి 2025





నభానటేష్

స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తమ్ముడు, టాలీవుడ్ హీరో సాయి రామ్ శంకర్ నటించిన కొత్త సినిమా 'ఒక పథకం ప్రకారం'. మలయాళ డైరెక్టర్ వినోద్ కుమార్ విజయన్ దర్శకత్వం వహించారు. గార్లపాటి రమేష్, వినోద్ కుమార్ విజయన్ నిర్మించారు. ఫిబ్రవరి 7న రిలీజ్ కాబోతున్న ఈ మూవీలో శృతి సోది, ఆషిమా నర్వాల్, సముద్రఖని కీలక పాత్రలు పోషించారు. ఇందులో సాయి రామ్ శంకర్ మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నారు. సినిమా రిలీజ్ సందర్భంగా ఇచ్చిన తాజాగా ఇంటర్వ్యూలో పలు ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేసుకున్నారు సాయిరాం శంకర్. ఆ విశేషాలు తెలుసుకోండి

'విలన్ ఎవరో ఇంటర్వెల్ కు చెబితే రూ. 10,000 పట్టుకెళ్ళండి', 'పట్టుకుంటే 10 వేలు' అంటున్నారు. అసలు ఈ ఐడియా ఎవరిది? రెస్పాన్స్ ఎలా ఉంది? దీనికి ముందు ఇంకేమైనా ఆలోచించారా?
సాయి రామ్ శంకర్: రెస్పాన్స్ అయితే అద్భుతంగా ఉంది. సినిమా పేరు, రిలీజ్ అవుతుందన్న విషయం తెలియడానికి ఇది బాగా ఉపయోగపడింది. మొదటి నుంచి ఇదొక్కటే అనుకున్నాం. సినిమా చూశాక మా యూనిట్‌లో కీలక సభ్యులు 'పట్టుకుంటే పదివేలు' అని చెప్పడంతో దీన్నే ఫిక్స్ అయ్యాము.

'ఒక పథకం ప్రకారం' అంటున్నారు... టైటిల్ జస్టిఫికేషన్ ఏంటి?
సాయి రామ్ శంకర్: 'ఒక పథకం ప్రకారం' అంటే 80% క్రైమ్ జానర్ కథలకు వాడతాం. ఈ సినిమాలో ఉండే ప్రతి పాత్రకు ఎవరి ప్లానింగ్ వారికి ఉంటుంది. కాబట్టి 'ఒక పథకం ప్రకారం' అనే టైటిల్ సెలెక్ట్ చేసుకున్నాం.

దర్శకుడికి ఇదివరకే ఇంటర్నేషనల్ అవార్డు వచ్చింది. ఆయన ఎక్స్‌పీరియన్స్ ఈ సినిమాకు ఎంత వరకు ఉపయోగపడుతుంది?
సాయి రామ్ శంకర్: ఆయన 17 ఏళ్లకే డైరెక్టర్ అయ్యారు. ఆయన నా ఫస్ట్ మూవీ తర్వాత నుంచి నా ఫ్రెండ్. మేం 2005 నుంచి 'చేద్దాం చేద్దాం' అనుకున్నాం. అన్నిటి మీద అవగాహన ఉన్న మంచి టెక్నీషియన్. ఆయన దర్శకనిర్మాతగా ఫాహద్ ఫాజిల్ తో రెండు సినిమాలు నిర్మించారు.





విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' సినిమాను మోహన్ బాబు అత్యంత భారీ ఎత్తున నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. కన్నప్ప చిత్రాన్ని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్ పెంచేశారు. ప్రతీ సోమవారం కన్నప్ప చిత్రంలోని పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా సోమవారం నాడు కన్నప్ప నుంచి ప్రభాస్ పాత్రను రివీల్ చేశారు. రుద్రుడిగా ఈ చిత్రంలో ప్రభాస్ అద్భుతంగా కనిపించబోతున్నాడు. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకుడు.. శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోషిస్తున్న పవర్ ఫుల్ పాత్రను అందరికీ పరిచయం చేశారు. ప్రభాస్ వేషధారణ, లుక్ చూస్తుంటే దైవత్వం ఉట్టి పడేలా కనిపిస్తోంది.

కీర్తి సురేష్ తన కెరీర్లో డిఫరెంట్ మార్పే చేసింది. ఇంతవరకు క్యూట్ హీరోయిన్ గా కనిపించిన కీర్తి ఇప్పుడు పూర్తిగా మారిపోయింది.  బాలీవుడ్ కు ఎంట్రీ ఇచ్చాక కీర్తి పూర్తిగా గ్లామరస్ హీరోయినైపోయింది. రీసెంట్ గా బేబీ జాన్ సినిమాతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన కీర్తికి ఆ సినిమా పెద్దగా విజయాన్ని ఇవ్వలేకపోయింది. ఇప్పుడు కీర్తి బాలీవుడ్ లో మొదటిసారి డిఫరెంట్ గా, పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుంది. అమ్మడు ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ కోసం ఓ వెబ్ సిరీస్ చేసింది. అక్క అనే వెబ్ సిరీస్‌లో పవర్‌ఫుల్ రోల్ లో కీర్తి కనిపించనుంది. ఇప్పటివరకు ఈ ప్రాజెక్ట్ కు సంబంధించి ఎక్కడా ఎలాంటి క్లూ కానీ, అప్‌డేట్ కానీ ఇవ్వకుండా సడెన్ గా ఈ ప్రాజెక్టుని అనౌన్స్ చేసింది నెట్ ఫ్లిక్స్. నెట్ ఫ్లిక్స్ తాజాగా తమ నుంచి రాబోతున్న కొన్ని ప్రాజెక్టులకు సంబంధించిన అప్‌డేట్స్ ఇవ్వగా అందులో కీర్తి సురేష్ అక్క ప్రాజెక్టు కూడా ఒకటిగా ఉంది. అక్క ప్రాజెక్టుని అనౌన్స్ చేస్తూ ఫస్ట్ లుక్ అంటూ ఓ గ్లింప్స్ ను రిలీజ్ చేసింది నెట్ ఫ్లిక్స్. ధర్మ రాజ్ శెట్టి ఈ సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నాడు. గ్లింప్స్ చూస్తుంటే కీర్తి సురేష్ ఈ సిరీస్‌లో నెక్స్ట్ లెవెల్లో మెప్పించడం ఖాయమనిపిస్తుంది. అక్క అనే పవర్ కోసం కీర్తి సురేష్, రాధికా ఆప్టే మధ్య వార్ జరిగేలా ఉంది. అక్క సిరీస్ మొత్తం ఆడ సామ్రాజ్యమే అన్నట్టుగా గ్లింప్స్ చూస్తుంటే అర్థమవుతుంది. గోల్డ్ స్మగ్లింగ్, ఆయుధాల అక్రమ రవాణా ప్రధానంగా తెరకెక్కనున్న ఈ గ్యాంగ్‌స్టర్ సిరీస్ ఎంగేజింగ్ డ్రామాలాగా అనిపిస్తుంది.





సూర్య చిత్ర
www.suryaa.com



పరం జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్ పై జే. డి.ఎల్ క్రియేషన్స్ ప్రజెంట్స్ లో తిలక్ శేఖర్, అనిత భట్, హరీష్ రాజ్ ప్రధాన పాత్రల్లో రవి బాసర దర్శకత్వంలో వస్తోన్న చిత్రం అపరిచిత దారి. డిఫరెంట్ కథ, కథనాలతో దర్శకుడు రవి బాసర ఈ సినిమను తెరకెక్కించారు.

నిర్మాతలు బోయపల్లి సత్తయ్య, సిరిముల్ల రవీందర్, దారుగుపల్లి ప్రభాకర్ రాజీ పడకుండా గుడ్ ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తోన్న ఈ చిత్రం షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్స్ వర్క్ జరుగుతున్నాయి. ఈ మూవీ తెలుగు తో పాటు కన్నడ లో ఒకసారి విడుదల కానుంది. రహదారులలో లో రాత్రులు జరిగే ప్రమాదాల నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది.

హర్రర్ కామిడి జానర్ లో రాబోతున్న అపరిచిత దారి చిత్రం బెంగళూరు , హైదరాబాద్ లో షూట్ చేశారు. త్వరలో ఈ మూవీ ఫస్ట్ లుక్, టీజర్ విడుదల కానున్నాయి. బాలా గణేశన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ మూవీకి ఎస్.ఎస్.వి సంగీతం అందిస్తున్నారు.

హీరో కావాలన్న తన తనయుడు మారిశెట్టి అఖిల్ అభిరుచిని గమనించి, అతనిని హీరోగా పరిచయం చేసేందుకు పూనుకున్నారు అనకాపల్లి జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయవేత్త, మారిశెట్టి శ్రీకాంత్. మారిశెట్టి అఖిల్ హీరోగా, భానుశ్రీ హీరోయిన్ గా శ్రీధన్ దర్శకత్వంలో ఎ.కె. టెక్ మార్కెటింగ్ మూవీ క్రియేషన్స్ పతాకంపై మారిశెట్టి శ్రీకాంత్. నిర్మించే నూతన చిత్రం చిత్రీకరణ మంగళవారం సాయంత్రం అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లోని నిర్మాత సొంత గ్రామమైన లక్ష్మీపురంలోని రామాలయంలో ప్రారంభమైంది. టైటిల్ నిర్ణయించాల్సిన ఈ చిత్రం ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నిర్మాత నట్టి కుమార్ క్లాప్ నిచ్చిన అనంతరం మాట్లాడుతూ, సినిమా పరిశ్రమ ఆంధ్ర ప్రదేశ్ కు తరలి రావాలని, షూటింగులు ఆంధ్ర ప్రదేశ్ లో చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏదైతే ఆకాంక్షించారో అందుకు అనుగుణంగా చిన్న సినిమా నిర్మాతలు ఆంధ్రప్రదేశ్ కు తరలివచ్చి, షూటింగులు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. అలా వచ్చిన నిర్మాతలకు సింగిల్ విండో సిస్టంలో పర్మిషన్ లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా?. తెలియజేయాలని కోరుతున్నాను. టూరిజం లొకేషన్స్ ను మరింతగా అభివృద్ధి చేయాలి. పాడేరు, అరకు, విశాఖ వంటి తదితర లొకేషన్స్ లో షూటింగ్ లకు అనువైన లొకేషన్స్ ను గుర్తించి, వాటి అభివృద్ధితో పాటు నిర్మాతలకు అక్కడ షూటింగులు చేసుకునేందుకు సింగిల్ విండో సిస్టమ్ కింద త్వరితగతిన అనుమతులు ఇవ్వాలి. చిన్న సినిమాల మనుగడకు తగిన చర్యలను తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడుని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ని, ఐటీ మంత్రి నారా లోకేష్ని, సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేష్ ని కోరుతున్నాను. అనకాపల్లి రాజకీయాలలో మంచి పేరున్న మారిశెట్టి శ్రీకాంత్ తన కుమారుడి ఆసక్తిని గమనించి, సినిమా నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయం" అని అన్నారు.

హీరో మారిశెట్టి అఖిల్ మాట్లాడుతూ, "మొదట్నుంచి నాకు సినిమా రంగమంటే ఎనలేని మక్కువ. హీరో కావాలన్న నా అభిరుచికి మా నాన్న మద్దతు పలికారు. దాంతో నా నటనకు మెరుగులు దిద్దుకునేందుకు హైదరాబాద్ లోని అన్నపూర్ణా ఫిలిం యాక్టింగ్ స్కూల్ లో నటనలో శిక్షణ పొందాను. తప్పకుండా ఈ తొలి చిత్రం నా కెరీర్ ను మలుపు తిప్పుతుందని భావిస్తున్నాను" అని అన్నారు.





యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషన్స్ కంటెంట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. ఈ సందర్భంగా హీరో అక్కినేని నాగచైతన్య విలేకరుల సమావేశంలో 'తండేల్' విశేషాలు పంచుకున్నారు.

**'తండేల్' సినిమాపై ఆడియన్స్ లో చాలా అంచనాలు వున్నాయి. మీలో ఎలాంటి ఎక్సయిట్మెంట్ వుంది ?**

నా కెరీర్ లో బిగ్గెస్ట్ ప్రొడక్షన్, హై బడ్జెట్ మూవీ. క్యారెక్టర్, స్టోరీ అన్ని రకాలుగా బిగ్ స్పాన్ వున్న సినిమా ఇది. చాలా ఎక్సయిట్మెంట్ వుంది. ఆల్రెడీ సినిమా చూశాం. చాలా కాన్ఫిడెంట్ గా వున్నాం. సెకండ్ హాఫ్ అయితే యునానిమాస్ గా చాలా బాగా చెప్పారు. నాకు కూడా ఎమోషనల్ హై ఇచ్చింది. చివరి ముప్పై నిమిషాలు వెరీ సాటిస్ఫాక్షన్. క్లైమాక్స్ గ్రేట్ ఎమోషనల్ హై ఇస్తుంది.

**'తండేల్' కథ ఎలా వచ్చింది ?**

దూత సమయంలో ఈ కథ విన్నాను. వాసు గారు గీత ఆర్ట్స్ లో ఈ కథని హోల్డ్ చేశారని తెలిసింది. డెవలప్ చేసి మంచి సేఫ్ వస్తే చెప్పమన్నాను. నేను మొదట విన్నప్పుడు ఒక డాక్యుమెంటరీ లా వుంది. సినిమాటిక్ లాంగ్వేజ్ లోకి తీసుకురావడానికి వర్క్ చేయాలి. అలా వర్క్ చేసిన తర్వాత అద్భుతంగా వచ్చింది.

**శ్రీకాకుళం వెళ్లి అక్కడి వారిని కలవడం ఎలా అనిపించింది ?**

ఈ కథ మొదట ఓ ఐడియాగా చెప్పారు. పాత్రకు తగ్గట్టుగా మారాలంటే వాళ్ళ లైఫ్ స్టయిల్ తెలుసుకోవాలి. అలా తెలుసుకోవడానికి వాళ్ళని నేరుగా కలవాలని వెళ్లాం. మొత్తం హోం వర్క్ చేశాక నేను చేయగలనని కన్విన్స్ అయిన తర్వాత జర్నీ మొదలైయింది.

**మీరు ఈ సినిమాకి ప్రాణం పెట్టి వర్క్ చేశారని బన్నీ వాసు గారు చెప్పారు. యాక్టర్ గా నెక్స్ట్ లెవల్ కి వెళ్తారని అంటున్నారు ?**

-ప్రతి సినిమాతో ఇంకా బెటర్ అవ్వాలని ప్రతి యాక్టర్ కి వుంటుంది. అయితే ఈ కథ రియల్ లైఫ్ క్యారెక్టర్ దొరికింది కాబట్టి ఇంకా మోటివేట్ అయ్యాను. యాక్టర్ గా నెక్స్ట్ స్టెప్ వెళ్ళే అవకాశం ఈ సినిమాలో కనిపించింది. దాదాపు ఎనిమిది నెలలు స్క్రిప్ట్, నా ట్రాన్స్ ఫర్మేషన్ మీదే వున్నాను. శ్రీకాకుళం యాస గురించి ట్యూషన్ తీసుకున్నాను. యాస రియల్లీ ఛాలెంజింగ్ గా అనిపించింది.

**రాజు పాత్రని ఎంచుకోవడానికి కారణం ?**

నాకు ఎప్పటి నుంచో రియల్ లైఫ్ స్టోరీస్ ఆధారంగా సినిమా చేయాలని వుండేది. పైగా ఇది మన తెలుగోళ్ళ కథ. ఇది నాకు స్ఫూర్తిని ఇచ్చింది. రూటెడ్ గా వుండే కథలు చేయడానికి ఇష్టపడతాను.

**డైరెక్టర్ చందూ గురించి ?**

-చందుతో నాకు ఇది మూడో సినిమా. తనతో ట్రావెల్ అవ్వడం ఇష్టం. నన్ను కొత్తగా ప్రజెంట్ చేయడానికి ప్రయత్నిస్తాడు. నా కోసమే ఆలోచిస్తుంటాడు. ఈ సినిమా కమర్షియల్ గా తీసుకురావడానికి చాలా కష్టపడ్డాడు.

**ఇందులో ప్రేమకథకి ఎంత స్కోప్ వుంటుంది ?**

'తండేల్' అవుట్ అండ్ అవుట్ లవ్ స్టోరీ. లవ్ స్టోరీ వెనుక మిగతా లేయర్స్ వుంటాయి.

**'తండేల్' మీనింగ్ ఏమిటి ?**

శ్రీకాకుళం నుంచి గుజరాత్ వెళ్లి అక్కడ బోట్స్ ని లీజ్ కి తీసుకొని ఫిషింగ్ చేసుకొని అక్కడే అమ్మి తిరిగివస్తారు. 'తండేల్' అంటే లీడర్. ఇది గుజరాతీ వర్డ్. సినిమాని దాదాపు సముద్రంలో షూట్ చేశాం. రియల్ లొకేషన్ లో షూట్ చేయడం పెర్ఫార్మెన్స్ కి కూడా ప్లస్ అవుతుంది. జైల్ ఎపిసోడ్స్ చాలా ఎమోషనల్ గా వుంటాయి.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com

రాక్‌స్టార్ యశ్ ఈ పేరు తెలియని వారుండరు. ప్రస్తుతం ఆయన గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో భారీ కాన్వాయ్‌పై టాక్సిక్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. డ్రగ్స్ మాఫియా నేపథ్యంలో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఇప్పటికే రిలీజ్ అయిన యశ్ లుక్ ప్రతీది అంచనాలు పెంచేస్తుంది. కియారా అద్వానీ, నయనతార లాంటి స్టార్ హీరోయిన్లు నటిస్తున్నారు. ఇప్పటికే మూడు షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. తాజాగా సినిమాకి సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ వైరల్ అవుతుంది. బెంగుళూరులో నాల్గవ షెడ్యూల్ కూడా మొదలైనట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్‌తో నయనతార, హ్యూమాఖురేషీ, తారా సుతారియా సెట్స్ లోకి అడుగు పెట్టారట. ముగ్గురిపై కొన్ని కాంబినేషన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారట. అయితే వాళ్ల ముగ్గురి మధ్యలో యశ్ ఉన్నాడా? లేడా? అన్నది తెలియాల్సి ఉంది. అలాగే ఇదే షెడ్యూల్ లో యశ్ సహా ప్రధాన తారగణంపై మరికొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారని సమాచారం. నయన్, ఖురేషీ, తార మధ్య వచ్చే ఈ సన్నివేశాలు ఎంతో స్టైలిష్‌గా ఉంటాయట. ఇక్కడే మరో క్లారిటీ కూడా వస్తుంది. ఈ సినిమాలో కరీనా కపూర్ కూడా నటిస్తుందనే ప్రచారంలో ఉంది. కానీ హ్యూమా ఖురేషీ ఎంటర్ అయిన నేపథ్యంలో కరీనా చిత్రంలో లేనట్లే కనిపిస్తోంది. వాస్తవానికి కరీనా పేరే ముందుగా తెరపైకి వచ్చింది. కానీ పారితోషికం విషయంలో పొంతన కుదరకపోవడంతో ఆమె తప్పుకుందనే ప్రచారం జరిగింది.





సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

www. suryaffa.com





అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలిగా ఖుషి కపూర్ ఇప్పటికే సినీ రంగ ప్రవేశం చేసింది. ది ఆర్చీస్ సినిమాతో కెరీర్ ను మొదలుపెట్టిన ఖుషి కపూర్ ఆ సినిమాతో ఫ్లాప్ ను అందుకుంది. ప్రస్తుతం ఖుషి నటించిన లవ్ యాపా సినిమా ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో ఖుషి చాలా యాక్టివ్ గా పాల్గొంటుంది. లవ్ యాపా ప్రమోషన్స్‌లో భాగంగా ఖుషి ఏ సినిమాకైనా పబ్లిసిటీ చాలా ముఖ్యమని, మనం దేన్నైనా ఆడియన్స్ వరకు తీసుకెళ్తేనే వారు ఆదరిస్తారని, అలా కాకుండా సినిమా తీశాం చూస్తారులే అనుకుంటే కుదరదని ఈ సందర్భంగా ఖుషి తెలిపింది. లవ్ యాపా సినిమా అందరి కంటే యూత్ ను ఎక్కువగా ఎట్రాక్ట్ చేస్తుందని, కచ్ఛితంగా ఈ సినిమాను యూత్ మొత్తం ఆదరిస్తారని ఖుషి భావిస్తోంది. 16 ఏళ్ల లోపు వయసున్న ప్రతీ ఒక్కరికీ లవ్ యాపా నచ్చుతుందని ఖుషి ఈ సందర్భంగా తెలిపింది. అయినా మనం చేసిన సినిమా ప్రతీ ఒక్కరికీ నచ్చేలా తీయలేమని, తన మొదటి సినిమా ది ఆర్చీస్ సినిమాకీ, ఇప్పటికీ తాను చాలా డెవలప్ అవడంతో పాటూ చాలా నేర్చుకున్నానని, స్టోరీ సెలెక్షన్ విషయంలో కూడా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఖుషి వెల్లడించింది. లవ్ యాపా సినిమా ఓటీటీలో కాకుండా థియేటర్లలో రిలీజవుతుండటం వల్ల కాస్త టెన్షన్ పడుతున్నట్టు ఖుషి తెలిపింది. ట్రైలర్ రిలీజ్ టైమ్ లో బిగ్ స్క్రీన్ పై తనను తాను చూసుకున్నప్పుడు ఒణికిపోయానని, కానీ అలా చూసుకుని ఎంతో ఆనందపడ్డానని ఖుషి ఈ సందర్భంగా వెల్లడించింది. సినిమా సక్సెస్ అనేది కలెక్షన్స్ పై ఉంటుంది కాబట్టి ఆ కలెక్షన్స్ రావడానికి తన వంతు కృషి చేస్తానని ఖుషి ఈ సందర్భంగా చెప్పింది. ఆమీర్ ఖాన్ కొడుకు జునైద్ ఖాన్ హీరోగా నటించిన లవ్ యాపా సినిమాకు అద్వైత్ చందన్ దర్శకత్వం వహించగా ప్రదీప్ రంగనాథన్ నిర్మాతగా వ్యవహరించాడు.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 7 ఫిబ్రవరి 2025




భూమి ఫడ్నేకర్.. ఈ పేరు తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం లేదు కానీ బాలీవుడ్ ప్రేక్షకులకు మాత్రం భూమితో చాలా పరిచయం ఉంది. అక్కడి ఆడియన్స్ మనసులను బాగానే దోచుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. దమ్ లగా కే ఐసా సినిమాతో పరిచయం అయిన ఈ బ్యూటీ.. తొలి సినిమాలో 130 కేజీల బరువుతో కనిపించింది. ఆ తర్వాత ఒకేసారి 60 కేజీలు తగ్గిపోయి నాజూగ్గా మారిపోయి హాట్ ఫోటోలతో పిచ్చెక్కిస్తుంది. లస్ట్ స్టోరీస్ లాంటి వెబ్ సిరీస్‌లో రెచ్చిపోయి నటించింది భూమి. తాజాగా ఎఫ్‌హెచ్ఎమ్ మ్యాగజైన్ కోసం అందాలు ఆరబోసింది.

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 7 ఫిబ్రవరి 2025




అందాల ఆరబోతలో బాలీవుడ్ బ్యూటీలు ఎప్పుడూ ఒకడుగు ముందే ఉంటారు. అందులోనూ కొత్త హీరోయిన్లు అయితే గ్లామర్ ట్రీట్‌కి ఏ మాత్రం వెనుకాడటం లేదు. తాజాగా యంగ్ బ్యూటీ అవనీత్ కౌర్ బ్లాక్ కలర్ డ్రెస్‌లో మత్తెక్కించే పోజులతో రెచ్చిపోయింది. అలానే సుహానా ఖాన్ కూడా వయ్యారాలు పోయింది.

సూర్య చిత్ర

శుక్రవారం 7 ఫిబ్రవరి 2025







సినిమా ప్రత్యేక అనుబంధం

నేటి దినపత్రిక

# సూర్య చిత్ర

www. suryaa.com



ఆయేషాఖాన్